




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక








సోమవారం 13-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :26 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## రాష్ట్రంలో భూ ప్రకంపనలు నిద్రలో ఉలిక్కిపడిన ప్రజలు



2 లో

- విశాఖలో తెల్లవారుజామున భూప్రకంపనలు
- రిక్టర్ స్కేల్‌పై 4.5 తీవ్రత నమోదు
- నిద్రలోనే ఇళ్ల నుంచి బయటకు పరుగులు
- విజయనగరంలోనూ కంపించిన భూమి
- ఫ్యాన్లు, వీధిలైట్లు ఊగడంతో భయం
- భూకంపంతో అప్రమత్తమైన అధికారులు

## హైదరాబాదీలకు గుడ్‌న్యూస్



2 లో

- బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- పుణే, చెన్నై, బెంగళూరుతో అనుసంధానం
- రూ.5,400 కోట్ల రైల్వే బడ్జెట్
- హైస్పీడ్ రైలు హబ్‌గా హైదరాబాద్
- స్టేషన్ల ఆధునీకరణకు వేగం
- త్వరలో బేగంపేట్ స్టేషన్ ప్రారంభం

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** హైదరాబాదీలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్‌ను దేశంలో కీలక హైస్పీడ్ రైలు (బుల్లెట్ ట్రైన్) హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. హైదరాబాద్‌ను పుణే, చెన్నై, బెంగళూరు నగరాలతో అనుసంధానించే మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించి తెలంగాణ అభివృద్ధికి కొత్త ఊపు తీసుకొస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన HYSEA GCCS & IT రౌండ్‌టేబుల్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి.. ప్రధాని మోడీ తెలంగాణ రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి రికార్డు స్థాయిలో రూ.5,400 కోట్ల బడ్జెట్ కేటాయించారని వెల్లడించారు.

మార్గాలివే..

హైదరాబాద్ కేంద్రంగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లను ప్రతిపాదించినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. పూణె – హైదరాబాద్, హైదరాబాద్ – చెన్నై, హైదరాబాద్ – బెంగళూరు ఈ మూడు మార్గాలు అమల్లోకి వస్తే హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో ప్రధాన హైస్పీడ్ రైలు కేంద్రంగా మారుతుందని...


## వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం

- 15 మంది భారతీయులు మృతి
- 21 మందిని సురక్షితంగా రక్షింపు
- బలమైన గాలులతో ప్రమాదం
- వియత్నాం ప్రభుత్వ సంతాపం
- ప్రమాదంపై దర్యాప్తుకు ఆదేశాలు

2 లో

## మళ్లీ జోరందుకోనున్న రుతుపవనాలు

- రైతులకు ఊరట కలిగించే వార్త
- జూలై 18–25 మధ్య భారీ వర్షాలు
- బంగాళాఖాతంపై వాతావరణ ప్రభావం
- ఐఎండీ నిశితంగా పర్యవేక్షణ
- లోటు వర్షాలకు ముగింపు?




2 లో

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ దేశంలో లోటు వర్షపాతమే ఉంది. ఈ నేపథ్యంలో తాజా వార్త ప్రజలకు కాస్త ఊరట ఇస్తోంది. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో అనేక వాతావరణ వ్యవస్థలు అనుకూలమైన ప్రదేశాల్లో ఏర్పడుతున్నాయి. వీటిలో కొన్ని బంగాళాఖాతానికి చేరితే, రుతుపవనాలు మళ్లీ జోరందుకునే అవకాశం ఉంది. జూలై 18 నుంచి 25 మధ్య రుతుపవనాలు చురుకుగా మారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాస్త్రవేత్తలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగానే ప్రారంభమైనప్పటికీ అనుకున్నంతగా దేశవ్యాప్తంగా వర్షాలు పడలేదు. తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. మధ్య, పశ్చిమ ప్రాంతాల్లో సరైన వర్షాలు లేక కరువు ఛాయలు అలుముకున్నాయి. దీని వల్ల ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు ప్రభావితమవుతున్నాయి.

## సీఎంకు బీజేపీ చీఫ్ లేఖ

- కాళేశ్వరంపై మొండి వైఖరి వీడాలి
- రైతుల కోసం నీటిని ఎత్తిపోసాలి
- ఎన్‌డీఎస్ఏ నివేదిక అమలు చేయాలి
- బ్యారేజీల పునరుద్ధరణకు డిమాండ్
- రాజకీయాలు పక్కనపెట్టాలన్న బీజేపీ



2 లో

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** కాళేశ్వరం పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచందర్ రావు ఆరోపించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. బ్యారేజీలను పునరుద్ధరణ పనులను కాంగ్రెస్ సర్కార్ గాలికి వదిలేసిందని లేఖలో దుయ్యబట్టారు. ఎన్డిఎస్ఏ సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఎన్డిఎస్ఏ ఇచ్చిన నివేదికను అడ్డుపెట్టుకుని సీఎం రేవంత్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, మేడిగడ్డలో నీటిని నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయవచ్చని రామచందర్ రావు తెలిపారు.


## 'నా గొంతును ఆపలేరు'

- 'ఇంకా దిగజారండి' అంటూ ఫైర్
- అసత్య ప్రచారాలపై తీవ్ర విమర్శలు
- 'దిగజారండి.. ఇంకా దిగజారండి'
- ఎంత అరచినా నన్ను ఆపలేరు
- ప్రశ్న రావణ్‌కు మరోసారి మద్దతు
- ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై చర్చ

2 లో

# నీటి వివాదం మాటల యుద్ధం

- రేవంత్‌పై హరీశ్ ఫైర్
- నీళ్లపై మాటల యుద్ధం
- కన్నెపల్లి నీళ్ల డిమాండ్
- ప్రతిపక్షాలపై ఆగ్రహం
- ఇంజినీర్ల నివేదిక విడుదల చేయాలి
- దేవాదులపై ప్రశ్నలు
- ఈగోతో నీళ్లు ఆపారన్న ఆరోపణ
- భద్రాచలానికి ముప్పు లేదు
- రైతుల కోసమే పోరాటం



**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** సీఎం రేవంత్ రెడ్డిలో అధికారం కోల్పోబోతున్నామనే ఫ్రస్టేషన్ కనిపిస్తోందని అందుకే ప్రతిపక్షాల రక్తం పారించాలంటూ హింసను ప్రోత్సహించేలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మాటలు వింటే ఆయనలో ఒక సైకో కనిపిస్తున్నారని, హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే చెప్పుకున్న రేవంత్ రెడ్డి వద్ద చెప్పడానికి విషయం లేకనే బూతులకు దిగుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిలో శాడిస్ట్, బూతులు, అబద్ధాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని


షాబాద్ లో ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్ కు, సీఎంకు మధ్య తేడా లేదన్నారు. పొలాల్లో నీళ్లు పాలించమంటే బూతులు పారిస్తున్నారని మా రక్తం కావాలంటే తీసుకో కానీ రైతులకు నీళ్లు ఇవ్వాలన్నారు. కన్నెపల్లి మోటార్లు నొక్కమంటే ప్రతిపక్షాల గొంతు నొక్కుతామంటున్నారని మా రక్తం పారితేనే రైతులకు నీళ్లు ఇస్తామంటే రైతుల కోసం మా రక్తం ఇచ్చేందుకు కూడా సిద్ధమే అన్నారు. షాబాద్ ఘటనపై పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఈ ఘటనపై స్పందించలేదన్నారు.

**వాస్తవాలు మాట్లాడితే జైల్లో పెడతానంటావా?:** మొన్న కన్నెపల్లి వద్ద నీళ్లే లేవని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్డీఎస్ఏ చెప్పే వరకు నీళ్లు ఎత్తిపోయమని కొత్త రాగం అందుకున్నారని ఆరోపించారు. 31 నెలలు సీఎంగా ఉన్నా రేవంత్ కు విషయాలు అర్థం కావడం లేదన్నారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోయవచ్చని రిటైర్డ్ ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారు. రూ. ఎనిమిదిన్నర కోట్ల ఖర్చుతో చిన్న కాపర్ డ్యామ్ నిర్మించి ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని ప్రభుత్వానికి తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కూడా లేఖ రాశారు.

మిగతాది 2 లో..

## పేరు మార్చడం అన్యాయమే

- మా పార్టీ పేరుకు పోలిక లేదు'
- అభ్యంతరాల కాపీలు ఇవ్వాలి
- పార్టీ గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఈసీ నిర్ణయంపై అభ్యంతరం





2 లో

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ రక్షణ సేన పార్టీకి గుర్తింపునివ్వాలని ఆ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈనెల 7వ తేదీన ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కవిత రిప్లయ్ ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి హోదాలో అనిల్ కుమార్ ఆదివారం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌తో ఎన్నికల కమిషనర్‌లకు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ పేరును తమకు కేటాయిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 28న లేఖ ద్వారా సమాచారం ఇచ్చిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తమకు తెలంగాణ రక్షణ సేన పార్టీ తమకు కేటాయించడంతో తెలంగాణ వ్యాప్తంగా 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించుకోవడంతో పాటు పార్టీ నిర్మాణ పరమైన ఇతర కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

## గానకోకిలకి తుది వీడ్కోలు

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- మైసూరులో అంతిమ సంస్కారాలు
- గౌరవ వందనం సమర్పించిన పోలీసులు
- కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు
- సంగీత లోకానికి తీరని లోటు



2 లో

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** తన మధురమైన గొంతుతో దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచాన్ని దశాబ్దాల పాటు ఓలలాడించిన లెజెండరీ ప్లేబ్యాక్ సింగర్, గానకోకిల ఎస్. జానకి (88) అంతిమ సంస్కారాలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యల కారణంగా శనివారం రాత్రి మైసూరులోని అపోలో ఆస్పత్రిలో ఆమె కన్నుమూసిన విషయం తెలిసిందే. జానకమ్మ భౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచగా.. సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు, వేలాది మంది అభిమానులు తరలి వచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.దఅధికార లాంఛనాలతో

సంగీత ప్రపంచానికి ఆమె చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా కర్ణాటక ప్రభుత్వం ఎస్. జానకి అంత్యక్రియలను పూర్తి అధికార లాంఛనాలతో నిర్వహించింది.


## తెలంగాణ టెట్ ఫలితాలు నేడే




2 లో

- కేటగిరీల వారీగా కట్‌ఆఫ్ మార్కులు
- టీచర్ నియామకాల్లో 20% వెయిటేజీ
- 1.15 లక్షల మంది అభ్యర్థులకు ఉత్కంఠ

## ఏపీలో మరో భారీ నిధి అత్యంత విలువైన 24 రకాల ఖనిజాలు




2 లో

- పీలేరులో 250 చ.కి.మీ విస్తీర్ణం
- కోల్ ఇండియాకు అన్వేషణ బాధ్యత
- రక్షణ రంగానికి కీలక వనరులు
- త్వరలో మైనింగ్ సర్వేలు ప్రారంభం

Registered No : APTEL/25/A0818
# ఇది కద నిజం



# నీటి వివాదం.. మాటల యుద్ధం

మొదటి పేజీ తరువాయి

ఆ లేఖ బయటపెట్టాలన్నారు. రిటైర్ట్ ఇంజినీర్లను జైల్లో పెడతానంటావ్, ప్రశ్నించిన ప్రస్తుత ఇంజినీర్లపై ఏసీబీలతో దాడులు చేయిస్తున్నారు. ప్రతిపక్షాలను రక్షం పారిస్తానంటున్నారు. ఇది రాష్ట్రానికి ఉపయోగపడుతుందా అని ప్రశ్నించారు. కన్నెపల్లి, దేవాదుల, సీతారామా ప్రాజెక్టుల్లో నుంచి ఎత్తిపోస్తే పట్టిసీమకు నీళ్లు ఎక్కడివి అని ప్రశ్నించారు. దేవాదులలో 10 మోటర్లు ఉంటే నాలుగు మాత్రమే ఎందుకు నడుపుతున్నారని ప్రశ్నించారు. ఇక్కడ పండబెట్టి ఎన్డీఎస్ఏ అని డ్రామాలు ఆడుతున్నారు. దేవాదులలో ఏ ఎన్డీఎస్ఏ అడ్డం వచ్చిందని ప్రశ్నించారు. ఇంత జరుగుతుంటే నిద్రపోతున్నావా? గాడిద పళ్లు తోముతున్నావా? లేక పందులుకాస్తున్నావా అని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నీకే కాదు నాకూ మాట్లాడవచ్చు. కానీ సంస్కారం అడ్డువస్తుందన్నారు.

చూస్తూ ఊరుకునేది లేదు:

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా నీళ్లు ఎత్తిపోయాలని ఇంత మంది చెబుతున్నా నీళ్లు ఎత్తిపోస్తే ఇంత కాలం బీఆర్ఎస్ పై తాము చేసిన ప్రచారం అవాస్తవం అని ప్రజలకు అర్థం అవుతుందనే కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి తన ఈగో వల్లే నీటిని ఎత్తిపోయడం లేదన్నారు. 20 ఏళ్లుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నడుస్తోందని రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని ముఖ్యమంత్రి కుర్చీలో ఉన్నంత మాత్రాన ఏది మాట్లాడితే నడువదన్నారు. బీఆర్ఎస్ హాయంలోనే ఎల్లంపల్లి పూర్తయిందన్నారు. ప్రజలు అన్ని గమిస్తున్నారన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలతో పాటు ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్, ఎన్టీపీసీ, సింగరేణికి ఈ ప్రాజెక్టు నుంచే నీళ్లు కావాల్సి ఉందన్నారు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

భద్రాచలంకు ముప్పులేదు:

అన్నారం, సుందిళ్ల గేట్లు మూసేస్తే భద్రాచలం కొట్టుకుపోతదని సీఎం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని కానీ 2022 లో 28లక్షల క్యూసెక్కుల వరద నీళ్లు వచ్చింది. గతేడాది 15 లక్షల క్యూసెక్కుల మేడిగడ్డ తట్టుకుని నిలబడింది. అయినా భద్రాచలంకు, ఆ 40 గ్రామాలకు ఏమి జరగలేదు. అన్నారం, సుందిళ్ళ రెండింటిలో కలిపి నింపేది 10 టీఎంసీలేనని ఇవి రెండు కలిపి ఒకేసారి కిందకు వెళ్లినా ఏమి జరగదన్నారు. దేవాదుల వద్ద పూర్తి స్థాయిలో మోటార్లు ఎందుకు నడవడం లేదు అని మండిపడ్డారు.

# పేరు మార్చడం అన్యాయమే

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల కమిషన్ జూన్ 23న తమకు లేఖ రాస్తూ తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌పై సుమారు వెయ్యి అభ్యంతరాలు వచ్చాయని పేర్కొన్నారని వివరించారు. కానీ ఇంత వరకు ఆ అభ్యంతరాల్లో ఒక్కటి కూడా తమకు పంపలేదని తెలిపారు. అభ్యంతరాలు ఎవరు తెలిపారు?, ఆయా అభ్యంతరాల్లో ఏమి పేర్కొన్నారు?, అనే వివరాలు కూడా ఇవ్వలేదన్నారు. అసలు అభ్యంరాతలనే తమకు పంపకుంటే తాము సమాధానం ఎలా చెప్పగలమని అన్నారు.

మాకు తీవ్ర నష్టం, అన్యాయం చేసినట్లే..

తెలంగాణ రాష్ట్ర జనాభా మూడున్నర కోట్లు అని.. వెయ్యి అభ్యంతరాలు వచ్చాయనే సంఖ్యను చూపిస్తూ ఈసీ నిర్ణయం సరికాదన్నారు. అసలు అభ్యంతరాల వెనుక లీగల్ మెరిట్ ఏంటి అనేది పరిశీలించాలి? ఎవరైనా కావాలనే గ్రూపులుగా ఏర్పడి, ప్లాన్ ప్రకారం ఇదంతా చేయించారా? అనేది తమకు అబ్జెక్షన్ కాపీలు ఇస్తేనే తెలుస్తుంది. ఈసీ ఆమోదించిన పేరును నమ్ముకొని సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేసుకున్నామని.. ఇప్పుడు ఆ పేరును మార్చుకోవాలని అంటే అది తమకు తీవ్ర నష్టం, అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశించినట్టుగా తాము ఈసీ ఎదుట వ్యక్తిగత విచారణ హాజరవాడానికి ముందే తమ పార్టీపై వచ్చిన అన్ని అభ్యంతరాల కాపీలను ఇవ్వాలని కోరారు. అప్పుడు మాత్రమే తాము సరైన సమాధానం చెప్పుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతిపాదిత "తెలంగాణ రక్షణ సేన" అనే పేరును మేము పూర్తి సదుద్దేశంతో స్వతంత్రంగా ఆలోచించి పెట్టిన పేరు అని వివరించారు. "తెలంగాణ రక్షణ సేన" అనే పేరుతో దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ కూడా నమోదు కాలేదని.. ఇది ఏ గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీ పేరును పోలి లేదని అన్నారు. రెండు పార్టీల పేర్ల మధ్య పోలికలను నిర్ధారించుకునేప్పుడు రాజకీయ పార్టీ యొక్క పూర్తి పేరును ఒకే సమగ్ర రూపంగా భావించాలని.. కానీ అందులోని విడి పదాలను ముక్కలు చేసి లేదా విడదీసి చూడకూడదన్నారు.

మా పార్టీ పేరుకు ఏ పార్టీతోనూ పోలిక లేదు..

ఎన్నికల కమిషన్ తమకు పంపిన అభ్యంతరాల్లోని "తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రాటిక్) (2024)", "తెలంగాణ రాజ్య సమితి" (2023) అనేవి వేర్వేరు పేర్లు.. విభిన్న ఉచ్ఛారణ, నిర్మాణం, గుర్తింపు, నాయకత్వం, సంస్థాగత శైలి తో పాటు ప్రజల్లో వేర్వేరు గుర్తింపు కలిగిన రాజకీయ పేర్లు అని వివరించారు. ఆ పేర్లతో "తెలంగాణ రక్షణ సేన"ను దాని సమగ్ర రూపంలో పరిశీలించినప్పుడు, అది పూర్తి భిన్నంగా, స్పష్టంగా గుర్తించదగిన రాజకీయ పార్టీగా తెలుస్తోందన్నారు.. ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఏ గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీతోనూ తమ పార్టీ పేరుకు పోలిక లేదన్నారు. గతంలో కూడా కేవలం ఒకే రకమైన భౌగోళిక వర్ణనాత్మక, సిద్ధాంతపరమైన పదాలు ఉన్నాయనే కారణంతో పార్టీ రిజిస్ట్రేషన్ నిరాకరించిన దాఖలాలు కూడా లేవని వివరించారు. ఒకే విధమైన పదాలతో సమాంతరంగా వేర్వేరు రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు దేశంలో వందల్లో ఉన్నాయని తెలిపారు. ఆమ్ ఆద్మీ, అఖండ్ భారత్, మక్కల్, ప్రజా సేవ, జన్ అధికార్, రాష్ట్రీయ జనతా, డెమొక్రాటిక్, సోషల్, రిపబ్లిక్ ఇండియా, శిరోమణి లాంటి పేర్లతో వందలాది పార్టీలు రిజిస్ట్రేషన్ పొంది ఉన్నాయన్న విషయం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపునిచ్చిన ఒకే విధమైన పేర్లు ఉన్న పార్టీల జాబితాను లేఖకు జత చేశారు. "తెలంగాణ రక్షణ సేన" పార్టీ పేరుపై వచ్చిన అన్ని అభ్యంతరాల కాపీలను, అలాగే తమకు వ్యతిరేకంగా ఉపయోగించాలనుకుంటున్న అన్ని ఆధారాలను తమకు అందజేయాలని కోరారు.

అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సమాధానం ఇవ్వడానికి తమకు తగినంత సమయం ఇచ్చాకే.. వ్యక్తిగత విచారణకు పిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆ వివరాల వెల్లడి తర్వాత తమ వాదనలను సమర్థవంతంగా వినిపించడానికి, అభ్యంతరాలకు సరైన సమాధానం ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కేవలం సాధారణ భౌగోళిక వర్ణనాత్మక ఉనికిని బట్టి, ఊహాజనిత సంక్షిప్త రూపాల ఆధారంగా వచ్చిన అభ్యంతరాలన్నింటినీ తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. చట్టప్రకారం నిష్పాక్షికమైన, హేతుబద్ధమైన పూర్తి కారణాలతో కూడిన స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29ఏ కింద ప్రతిపాదిత "తెలంగాణ రక్షణ సేన" పార్టీ గుర్తింపు కోసం తాము చేసుకున్న దరఖాస్తును పరిశీలించి, ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎంకు బీజేపీ చీఫ్ లేఖ



**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** కాళేశ్వరం పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచందర్ రావు ఆరోపించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. బ్యారేజీలను పునరుద్ధరణ పనులను కాంగ్రెస్ సర్కార్ గాలికి వదిలేసిందని లేఖలో దుయ్యబట్టారు. ఎన్డిఎస్ఏ సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఎన్డిఎస్ఏ ఇచ్చిన నివేదికను అడ్డుపెట్టుకుని సీఎం రేవంత్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, మేడిగడ్డలో నీటిని నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయవచ్చని రామచందర్ రావు తెలిపారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు పక్కనపెట్టి.. ప్రజల కోసం కాళేశ్వరం నీటిని వినియోగంలోకి తీసుకురావాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు నష్టపోతున్నారని, కరువు కాలంలో గోదావరి నీటిని వాడుకోలేక నష్టపోతున్నామని వాపోయారు. ఎన్డిఎస్ఏ నివేదికల అమలులో అలసత్వం చేస్తున్నారని, కేంద్ర కమిటీపై నెపాన్ని నెట్టి తప్పించుకోవద్దని సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలను త్వరలో పునరుద్ధరించాలని కోరారు.

# రాష్ట్రంలో భూ ప్రకంపనలు

**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ వాసులకు బిగ్ అలర్ట్. విశాఖలో ఆదివారం తెల్లవారుజామున భూప్రకంపనలు సంభవించాయి. విశాఖలోని మాధవధార, సీతమ్మధార, గాజువాక, పెదవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీలతో పాటు పలు ప్రాంతాలలో భూమి కనిపించింది. దీంతో నిద్రలో ఉన్న జనాలు.. భయపడి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో అర్థంకాక అయోమయానికి గురయ్యారు. ఇళ్లలో ఫ్యాన్లు ఊగడం, వీధిలైట్లు మిణుకుమిణుకుమంటూ కనిపించడంతో ఆందోళన చెందారు. కాలనీవాసులందరూ ఒకే దగ్గరకు చేరి.. భూ ప్రకంపనలపై ఆరా తీశారు. అధికారులకు కూడా సమాచారం అందించారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.5 గా నమోదు అయినట్టు తెలుస్తోంది. అటు విజయనగరం జిల్లాలోనూ పలు చోట్ల భూమి కంపించినట్లు సమాచారం. దీంతో అక్కడి ప్రజలు కూడా అలర్ట్ అయ్యారు.

# గానకోకిలకి తుది వీడ్కోలు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మైసూరు సమీపంలోని కనియనహుండి వద్ద జానకమ్మ మనవరాల్ అప్సర, కుటుంబ సభ్యుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. ఆమె మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ పరిశ్రమకు చెందిన చిరంజీవి, కమల్ హాసన్, రజనీకాంత్ తదితర అగ్రనేతలు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. జానకమ్మ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆమె పాడిన వేలాది పాటల రూపంలో అమరులుగానే ఉంటారని సంగీతాభిమానులు స్మరించుకుంటున్నారు.

# వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం




**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** వియత్నాంలో ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న ఒక స్పీడ్‌బోట్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో బోటులో 32 మంది భారతీయ ప్రయాణికులతో పాటు నలుగురు స్థానిక సిబ్బంది ఉండగా, వారిలో 21 మందిని రక్షించారు. మృతులలో 10 మంది తమిళనాడుకు, ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు, ఇద్దరు కేరళకు చెందిన వారు ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఒక మొబైల్ కంపెనీ స్పాన్సర్ చేసిన టూర్‌లో భాగంగా విహారయాత్రకు వెళ్లిన వీరంతా తిరిగి వస్తుండగా బలమైన గాలుల కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ఈ ఘోర విషాదం పై వియత్నాం అగ్రనేతలు, ప్రెసిడెంట్ తో లామ్, ప్రధానమంత్రి లే మిన్ హంగ్ స్పందిస్తూ.. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై వియత్నాం ప్రభుత్వం సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు, బాధితుల కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించడం, గాయపడిన వారికి వైద్య సేవలు అందించడంతో పాటు, మరణించిన వారి భౌతిక కాయాలను వీలైనంత త్వరగా భారతదేశానికి తరలించేందుకు హనోయ్‌లోని భారత రాయబార కార్యాలయంతో కలిసి వియత్నాం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ప్రకటించారు.

# హైదరాబాదీలకు గుడ్‌న్యూస్..

మొదటి పేజీ తరువాయి

ఆయా ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరం మరింత అనుసంధానమవుతాయని పేర్కొన్నారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.5,400 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలో రైల్వే రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటాయని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ తయారీ ప్రోత్సాహక పథకాల వల్ల తెలంగాణకు విశేష ప్రయోజనం చేకూరిందన్నారు. ఇప్పటివరకు 100కు పైగా ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు కేంద్ర పథకాల కింద ప్రోత్సాహం పొందాయని వివరించారు.

దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటివరకు 261 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి 400 స్టేషన్లు, వచ్చే ఏడాది చివరి నాటికి 700 స్టేషన్ల ఆధునీకరణ పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఇక సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని ప్లాట్‌ఫారమ్‌లపై భారీ ఎయిర్ కాన్‌కోర్స్ నిర్మిస్తున్నామని, రైళ్లు నడుస్తూనే అత్యంత జాగ్రత్తగా ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. భద్రత, నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తయిందని.. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. అలాగే హైటెక్ సిటీ, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్ల పనులు కూడా పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ (నాంపల్లి), కాజీపేట్ జంక్షన్, మలక్‌పేట్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. స్వాతంత్ర్యం తర్వాత రైల్వే స్టేషన్లలో కేవలం పెయింటింగ్‌లు, చిన్నపాటి మరమ్మతులకే పరిమితమయ్యారని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్లను పూర్తిగా పునర్నిర్మించే లక్ష్యాన్ని చేపట్టారని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారత రైల్వే చరిత్రలో అతిపెద్ద ఆధునీకరణ ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు నేడే..




**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసిన అభ్యర్థులకు బిగ్ అలర్ట్. సోమవారం మధ్యాహ్నం 02:30 గంటలకు టెట్ ఫలితాలు విడుదల అవుతాయని సమాచారం. ఫలితాలు విడుదలైన వెంటనే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా సులభంగా మార్కులను చూసుకోవచ్చు. అభ్యర్థుల సౌకర్యార్థం విద్యాశాఖ ప్రత్యేకంగా అధికారిక పోర్టలు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ సహాయంతో అధికారిక వెబ్సైట్ https://tgtet.aptonline.in లో లాగిన్ అయి ఫలితాలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 115,028 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు.

కేటగిరీల వారీగా క్వాలిఫైయింగ్ మార్కులు..

ఓసీ అభ్యర్థులు: కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. అంటే 150 మార్కులకు గానూ 90 మార్కులు రావలసి ఉంటుంది.

బీసీ అభ్యర్థులు: కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. అంటే 75 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు ప్రకటిస్తారు.

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు: కనీసం 40 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. అంటే 150 మార్కులకు గానూ 60 మార్కులు సాధిస్తే సరిపోతుంది.

టెట్‌లో సాధించిన మార్కులకు ఉపాధ్యాయ నియామకాల్లో 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఉపాధ్యాయ ఉద్యోగమే లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు టెట్ మార్కులు అత్యంత కీలకం. ఈ టెట్‌లో సాధించిన మార్కులకు రాబోయే ఉపాధ్యాయ నియామకాల్లో 20 శాతం వెయిటేజీ ఉంటుంది. కాబట్టి ఇందులో మంచి స్కోర్ సాధించడం అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరుస్తుంది.

# ఏపీలో మరో భారీ నిధి

## అత్యంత విలువైన 24 రకాల ఖనిజాలు




**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** ఏపీలో మరో ఖనిజ నిధి ఉన్నట్లు వెల్లడైంది. దీంతో వెలికితీసేందుకు ఏర్పాట్లు జరుగుతోంది. ఈ ఖనిజ నిధి కూడా రాయలసీమలోనే ఉండటం విశేషం. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భూగర్భంలో దాగి ఉన్నట్లు బంగారాన్ని వెలికిస్తున్నారు. ఇప్పుడు ఇదే సీమలో మరోచోట కూడా ఖనిజ వనరు ఉండటంతో వెలికితేసేందుకు కేంద్రం ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది.

పీలేరు నియోజకవర్గం ఒంటెల్లులో ఏకంగా..

అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం ఒంటెల్లులోని చంద్రగిరి బ్లాక్‌లో ఏకంగా 250 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో క్రిటికల్ రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్రగనుల శాఖ నిర్ధారించింది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా ఈ భారీ అన్వేషణ లెసెన్స్ దక్కించుకుంది. రక్షణ రంగం ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపయోగపడే 24 రకాల అత్యంత విలువైన ఖనిజాలు ఇక్కడ ఉన్నట్లు అటు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా తేల్చింది. దీంతో ఈ భూగర్జ ఖనిజాలను వెలికితీసేందుకు వేట ప్రారంభించనుంది.

ఏడాదిలోపు మైనింగ్ ఒప్పందాలు పూర్తి చేసుకుని...

రాష్ట్ర ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందిన వెంటనే ఏడాదిలోపు మైనింగ్ ఒప్పందాలు పూర్తి చేసుకుని క్షేత్ర స్థాయిలో సర్వే పనులను వేగవంతం చేసేందుకు కోల్ ఇండియా సంస్థ సిద్ధమవుతోంది. ఈ ఖనిజాన్వేషణ మొత్తం మూడు దశల్లో చేపట్టనున్నారు. జీ3, జీ4 స్థాయిలో జియోలాజికల్ మ్యాపింగ్ భూగర్భ సర్వేలు నిర్వహిస్తారు. ఈ 250 చదరపు కిలో మీటర్ల పరిధిలో పలు చోట్ల అటవీ ప్రాంతాలు, కొండలు ఉండటంతో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి స్టేజ్ వన్ పారెస్ట్ క్లియరెన్స్ తీసుకుంటున్నారు. సర్వే ప్రారంభించే ముందు అన్నమయ్య, తిరుపతి కలెక్టర్ల నుంచి అనుమతి తీసుకుంటారు. వీటితో పాటురెవెన్యూ, మైనింగ్ అధికారుల సమక్షంలో సరిహద్దులను గుర్తిస్తారు. అన్ని అనుమతుల తర్వాత ఖనిజాలు వెలికితీయనున్నారు.


# 'నా గొంతును ఆపలేరు'



**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** తన ప్రశ్నించే గొంతును ఎవరూ ఆపలేరని నటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. తాను మౌనంగా లేనని అన్నీ చూస్తున్నానని చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు వారి ఇన్ఫ్లుయెన్స్ తో జనసైనికులు, కొందరికి అమ్ముడుపోయిన జనసైనికులు యూట్యూబర్లు చేస్తున్న అసత్యప్రచారాలు వింటున్నానని అన్నారు. మీ అందరికీ నా సమాధానం ఇదేనని.. దిగజారండి.. ఇంకా దిగజారండి అంటూ ఎద్దేవా చేశారు. ప్రపంచం మొత్తం చూస్తుందని, దిగజారడంలో మీకు మీరే సాటి అని చెప్పేలా దిగజారండి అంటూ మండిపడ్డారు.

కాస్త గట్టిగా దిగజరండి.. అరుస్తూ దిగజారండి అంటూ మండిపడ్డారు. మీరు ఎంత అరిచినా ఎన్ని కథలు చెప్పినా తన లాంటి ప్రశ్నించే గొంతులను ఆపలేరని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రకాష్ రాజ్ గతకొద్దిరోజులుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ప్రశ్న రావణ్ ను పోలీసులు అరెస్ట్ చేసిన నాటి నుండి ప్రకాష్ రాజ్ ఆయనకు మద్దతుగా నిలుస్తూ వీడియోలు చేస్తున్నారు. రావణ్‌ను అక్రమ అరెస్ట్ చేశారంటూ ప్రకాష్ రాజ్ ఆరోపిస్తున్నారు. దీంతో ప్రకాష్ రాజ్ పై సైతం కొందరు విమర్శలు చేస్తూ వీడియోలు చేస్తున్నారు.

# మళ్లీ జోరందుకోనున్న రుతుపవనాలు




**న్యూస్ డెస్క్, 12 జూలై (ఇది కద నిజం):** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ దేశంలో లోటు వర్షపాతమే ఉంది. ఈ నేపథ్యంలో తాజా వార్త ప్రజలకు కాస్త ఊరట ఇస్తోంది. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో అనేక వాతావరణ వ్యవస్థలు అనుకూలమైన ప్రదేశాల్లో ఏర్పడుతున్నాయి. వీటిలో కొన్ని బంగాళాఖాతానికి చేరితే, రుతుపవనాలు మళ్లీ జోరందుకునే అవకాశం ఉంది. జూలై 18 నుంచి 25 మధ్య రుతుపవనాలు చురుకుగా మారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాస్త్రవేత్తలు పరిస్థితినిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగానే ప్రారంభమైనప్పటికీ అనుకున్నంతగా దేశవ్యాప్తంగా వర్షాలు పడలేదు. తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. మధ్య, పశ్చిమ ప్రాంతాల్లో సరైన వర్షాలు లేక కరువు ఛాయలు అలుముకున్నాయి. దీని వల్ల ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు ప్రభావితమవుతున్నాయి. జలాశయాల నీటిమట్టాలు కూడా తగ్గిపోతున్నాయి, ఇది తాగునీరు మరియు సాగునీటికి ఆందోళన కలిగిస్తోంది.

వాతావరణ శాఖ చెబుతున్న దాని ప్రకారం.. రుతుపవన ద్రోణి తన సాధారణ స్థానం నుంచి పక్కకు జరగడంతో తగినంత తేమతో కూడిన గాలులు ఈ ప్రాంతానికి చేరడం లేదు. ఈ నేపథ్యంలో పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణమండల వ్యవస్థలు లేదా అల్పపీడన వ్యవస్థలు ఏర్పడుతున్నాయి. ఈ వ్యవస్థలు పశ్చిమం వైపు కదిలి భారత దేశానికి సమీపంలోని బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తే అవి రుతుపవనాలను బలోపేతం చేస్తాయి. జుజవీఔఖీ, +ఖీా, ×వీణ వంటి అంతర్జాతీయ, భారతీయ వాతావరణ సంస్థలు కూడా ఇదే అవకాశాన్ని సూచిస్తున్నాయి.

ఉత్తర భారతదేశానికి "వెస్టర్న్ డిస్టబెన్స్" ఉపశమనం:

మరోవైపు, వెస్టర్న్ డిస్టబెన్స్‌గా పిలిచే వాతావరణ వ్యవస్థ ప్రభావంతో జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, పశ్చిమ రాజస్థాన్‌లలో రాబోయే రెండు మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

"వెస్టర్న్ డిస్టబెన్స్" అనేవి హిమాలయ ప్రాంతం నుండి ఉద్భవించే పశ్చిమ గాలుల వ్యవస్థలు, ఇవి శీతాకాలంలో హిమపాతాన్ని మరియు వేసవిలో వర్షపాతాన్ని కలుగజేస్తాయి. ఈ సంవత్సరం, ఇవి రుతుపవనాల లోటును పాక్షికంగా భర్తీ చేయగలవు.

జూలై 18-25 కీలకం:

జూలై 18 నుంచి 25 మధ్య కాలాన్ని వాతావరణ నిపుణులు చాలా కీలకంగా భావిస్తారు. ఈ సమయంలో బంగాళాఖాతంలో అల్పపీడన వ్యవస్థలు బలపడితే మధ్య భారత్, ఉత్తర భారత్, గుజరాత్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒక వేళ ఈ వాతావరణ వ్యవస్థలు బలహీనపడినా, దిశ మార్చుకున్నా వర్షాభావ పరిస్థితులు కొనసాగవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఐఎండీ ఈ పరిస్థితుల్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది.




# ఎల్‌బీ స్టేడియంలోని కనకదుర్గ ఆలయంలో నూతన మూలవిరాట్ పునఃప్రతిష్ఠా మహోత్సవం ప్రారంభం

**హంపి విద్యారణ్య భారతీ స్వామివారి కరకమలములచే ప్రారంభమైన వైభవోపేత కార్యక్రమాలు**

**జూలై 12న రోహిణి నక్షత్రయుక్త కర్కాటక లగ్నంలో అమ్మవారి మూలవిరాట్ ప్రతిష్ఠ**




ఇది కద నిజం, హైదరాబాద్: హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియం ప్రాంగణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో నూతన మూలవిరాట్ పునఃప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హంపి విద్యారణ్య భారతీ స్వామివారి కరకమలములచే మహోత్సవాలను ప్రారంభించగా, వేదాంతం రాజనర్సింహాచార్యులు (రాజు పంతులు) వేదోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ బహుళ ఏకాదశి సందర్భంగా ప్రారంభమైన ఈ మహోత్సవాలు జూలై 12వ తేదీ ఆదివారం వరకు కొనసాగనున్నాయి. తొలి రోజు గురువందనం, స్వస్తివాచనం, గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, రక్షాబంధనం, అంకురారోపణ, యాగశాల ప్రవేశం, షోడశ స్తంభ పూజ, అఖండ దీపారాధన, వాస్తు పూజలు, నవగ్రహ పూజలు, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలను వైదిక పండితులు నిర్వహించారు. అనంతరం స్థాపిత దేవతా హవనాలు, మూలమంత్ర జపాలు, మూలమంత్ర హోమాలు, ప్రతిమా శోధనం, శతఔషధ యుక్త ప్రతిమ శోధన, శతఔషధ జలాధివాసం కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శనివారం మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, సర్వతోభద్ర మండప పూజలు, మూలమంత్ర హోమాలు, సప్తధాన్యాధివాసం, సామూహిక కుంకుమార్చనలు, ఫలపుష్ప శయ్యాధివాసం వంటి విశిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహోత్సవాల ముగింపు రోజైన ఆదివారం ఉదయం 7.45 గంటలకు రోహిణి నక్షత్రయుక్త కర్కాటక లగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన మూలవిరాట్ ప్రతిష్ఠా కార్యక్రమం శ్రీశ్రీశ్రీ హంపి విద్యారణ్య భారతీ స్వామివారి కరకమలములచే నిర్వహించబడనుంది. అనంతరం కళాన్యాసం, చండీయాగం, నేత్రోన్మీలనం, విశ్వరూప దర్శనం, మహాపూర్ణాహుతి, అవబృథం, ఋత్విక్ సన్మానం, మహా ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగనున్నాయి. మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు బోనాల సమర్పణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. టీపీసీసీ మీడియా సెక్రటరీ మామిడి గోపి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ మహోత్సవాలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు, గ్రౌండ్ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నవశక్తి క్రీడా మండలి ప్రతినిధులు ఎం. మహేందర్ రెడ్డి, ఎన్. సత్యనారాయణ, పి. సత్యనారాయణ (ఒలింపిక్ అసోసియేషన్ సభ్యుడు), బి. శ్రవణ్ కుమార్ (అంతర్జాతీయ క్రీడాకారుడు), డి. అనిల్ కుమార్, ఇంటర్నేషనల్ రిఫరీ కన్వీనర్ ఎం. నర్సింగ్ రావు, జూనియర్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్, మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ ఎం. రాజు, ఖేలో ఇండియా కోచ్ నిరక్షన్ రెడ్డి, నవశక్తి క్రీడాకారులు, గ్రౌండ్‌మ్యాన్ ఇన్‌చార్జ్ గౌరీశంకర్ (పోస్టల్ డిపార్ట్‌మెంట్), వేదాంతం రాజనర్సింహాచార్యులు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ పునఃప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు కోరారు.

## సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి: వినయ్ కిషోర్ యాదవ్


ఇది కద నిజం, హైదరాబాద్: చంచల్‌గూడా ముద్రణాలయం నుంచి ఐఎస్ సదన్ మీదుగా సంతోష్‌నగర్ వరకు నిర్మితమవుతున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ప్రముఖ సంఘసేవకురాలు, దివంగత సంగం లక్ష్మీబాయి పేరు నామకరణం చేయాలని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, యాకుత్‌పురా ఎమ్మెల్యే జఫ్ఫార్ హుస్సేన్ మిరాజ్ లకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంఐఎం నాయకులు. అనంతరం సైదాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వినయ్ కిషోర్ యాదవ్ మాట్లాడుతూ, సంగం లక్ష్మీబాయి నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దశాబ్దాల క్రితమే ఇందిరా సేవా సదన్ విద్యాసంస్థలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందించే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. ఆ విద్యాసంస్థల్లో చదువుకున్న వారు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సంఘసంస్కర్తగా, రాజకీయ నాయకురాలిగా, విద్యావేత్తగా విశేష సేవలు అందించిన సంగం లక్ష్మీబాయి సైదాబాద్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొంటూ, ఆమె సేవలకు గుర్తింపుగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ఆమె పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా త్వరలో ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, సంబంధిత ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు స్వాభిమాన్ పరిషత్ ప్రతినిధులు రాజు యాదవ్, సంతోష్, లక్ష్మీనారాయణ, దయానంద్, వేణు, రాకేష్, శ్రీకాంత్, ప్రభాకర్, శ్రీనివాస్, శేఖర్, సురేష్, ప్రమోద్ తెలిపారు.

## చిట్టిగిద్ద గ్రామానికి చెందిన యువకుడి అదృశ్యం



ఇది కద నిజం: వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ (23) అనే యువకుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వికారాబాద్ బస్ డిపోలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న ప్రదీప్ కుమార్, గత మంగళవారం ఉదయం 10 గంటలకు విధులకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే, సాయంత్రమైనా తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తండ్రి త్యాగరాజు తన కుమారుడికి ఫోన్ చేయగా, స్విచ్ ఆఫ్ అని రావడంతో కంగారుపడ్డారు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో, తండ్రి త్యాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గిరి తెలిపారు. ప్రదీప్ కుమార్ ఆచూకీ తెలిసిన వారు 97015 39749, 97049 63510 నంబర్లకు లేదా నవాబుపేట పోలీస్ స్టేషన్ నంబర్ 87126 70039కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. కుమారుడు కనిపించక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## ఎల్‌బీ స్టేడియం కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ఇది కద నిజం: హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన మూలవిరాట్ పునఃప్రతిష్ఠా మహోత్సవంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా సెక్రటరీ మామిడి గోపి, ప్రముఖులు పి. సత్యనారాయణ, ఎన్. సత్యనారాయణ, బి. శ్రవణ్, సాయి కిరణ్ యూత్ అసోసియేషన్ కాంగ్రెస్ ప్రతినిధులు మరియు సన్నీ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా, మహేష్ కుమార్ గౌడ్ అమ్మవారిని దర్శించుకోవడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తుల కోలాహలం, వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## చిట్టిగిద్ద గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



ఇది కద నిజం: వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ కోసం ఆదివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ఏర్పాటుకు పునాది రాయి వేశారు. శివాజీ మహరాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, ప్రజా ప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన అధిక సంఖ్యలో ప్రజలు మరియు శివాజీ అభిమానులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులందరి సహకారంతో విగ్రహ ఏర్పాటు కార్యక్రమం వేగవంతం కావాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## ఎన్యూమరేషన్ గడువు పెంచాలి

: కొన్నె లక్ష్మయ్య



ఇది కద నిజం, కుక్కునూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమానికి గడువు దగ్గరపడడంతో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి గడువును పెంచాలని కుక్కునూరు మండల సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కుక్కునూరు మండలంలో పలు గ్రామాల్లో ఇప్పటికీ ఓటర్లకు ఎన్యూమరేషన్ అందక అయోమయంలో పడ్డారని, ఓ వైపు అధికారులకు పత్రాలు సమర్పించే గడువు దగ్గర పడటంతో ఏం చేయాలో తెలియక ఓటర్లు తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. కాగా పత్రాల గడువును మూడు నెలల పాటు పెంచాలని ఆయిన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, కురాకుల బాబురావు ఉన్నారు.

## యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై రాజాద్రోహ ఉపా కేసు సరికాదు.




ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా జూలై 12: ప్రొద్దుటూరు పాత బస్టాండ్ కూడలి నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రజా సంఘాలు.. అనంతరం వారు మాట్లాడుతూ. యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై రాజాద్రోహ ఉపా కేసు పెట్టడం సరి కాదన్నారు. ప్రశ్నించడం నేరమా. ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని వారు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యతిరేక ఉపచట్టాని రద్దు చేయాలిఅని, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ప్రశ్న రావణ్ పై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయకపోతే రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, నాయకురాండ్లు పాల్గొన్నారు...

## అభివృద్ధి కి సూచికలు రోడ్లు



నల్లగొండ (ఇది కద నిజం): రోడ్లు అభివృద్ధికి సూచికలని అందుకే వాటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాంతాలను కలిపే విధంగా రోడ్ల నిర్మాణం జరుగుతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో నార్కెట్ పల్లి – మునుగోడు రోడ్డు పరిధిలో సుమారు 76 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ROB(రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనులకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు .. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత పదేళ్లలో నకిరేకల్ నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని అందుకే ప్రస్తుత తమ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ కు అత్యధిక నిధులు కేటాయిస్తున్నామని అన్నారు..

బీబీనగర్ నడికుడి మార్గంలో డబుల్ ట్రాక్ నిర్మాణం వల్ల రాకపోకలకు అంతరాయం లేకుండా అన్ని ప్రాంతాల్లో కూడా ఆర్ఓబీలు ఆర్ యు బి లు నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు...

## తీర్మంపల్లిలో ఘనంగా కట్టమైసమ్మ జాతర



ఇది కద నిజం, నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం తీర్మంపల్లి గ్రామంలో గ్రామదేవతల జాతర కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామదేవత కట్టమైసమ్మకు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తిపూర్వక వాతావరణంలో వేడుకలను జరిపించారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలను సమర్పించి, తమ మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామస్థులందరూ ఐక్యమత్యంతో పాల్గొని, అమ్మవారి ఆశీస్సుల కోసం ప్రార్థనలు చేశారు. ఈ జాతరలో గ్రామ పెద్దలు, సాయిబాబా, ప్రభాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు. మహిళలు, యువకులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, భక్తి భావంతో జాతరలో పాలుపంచుకున్నారు. ఊరంతా ఆధ్యాత్మిక చింతనతో భక్తి గీతాలు, పూజా కార్యక్రమాలతో పులకించిపోయింది. గ్రామదేవత ఆశీస్సులతో తీర్మంపల్లి గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో జాతరను నిర్వహించడంలో గ్రామస్తుల కృషిని పలువురు అభినందించారు.

## పేదల బియ్యం.. పెద్దలకు భోజ్యం..!!

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్.**



ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా జూలై 12:

అక్రమ రేషన్ బియ్యం అమ్మకం దారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలి. జమ్మలమడుగు పట్టణంలో రోజు అక్రమ రేషన్ బియ్యం రవాణా జరుగుతుందని, వందల కొద్దీ బస్తాలు ఇళ్లలో విజిలెన్స్ వారికి దొరుకుతున్నాయి అని, అటువంటి వారి పై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని అక్రమ రవాణా అడ్డుకట్ట వేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేసారు. ఆదివారం జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు మీడియా సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ.. పేదల కోసం ప్రభుత్వ రేషన్ బియ్యం ఇస్తుంటే ఇదే పెద్దలకు భోజ్యం లాగా తయారయ్యింది అన్నారు. ఇతర రాష్ట్రాలకు సైతం ఇక్కడి నుండి రేషన్ బియ్యం రవాణా జరుగుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది అన్నారు. ఆటోలలో బహిరంగంగా బియ్యం రవాణా జరుగుతున్నా చర్యలు శూన్యం అన్నారు. వందల కొద్దీ రేషన్ బియ్యం బస్తాలను పట్టణంలో పలుమార్లు విజిలెన్స్ వారు పట్టుకోవడం జరిగింది అన్నారు. కానీ అక్రమార్కులలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా పాల్పడుతున్న, నిల్వలు ఉంచిన వారిపై విస్తృత తనిఖీలు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ పాల్గొన్నారు.

## మల్లమ్మగుంటలో గ్రామ దేవత పొంగళ్ళు



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం): –నెల్లూరు జిల్లా రాపూరు మండల పరిధిలోని మల్లమ్మగుంట గ్రామంలో వెలసిన మల్లమ్మ అమ్మవారి పొంగళ్లు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా గిరిజనులు భక్తిభావంతో

ఉదయం నుంచే మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, కొత్త కుండల్లో పాలు, బియ్యం, బెల్లంతో పొంగళ్లను తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గ్రామం చల్లగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# సినిమా న్యూస్



## "ఐరన్ లెగ్" అని ట్రోల్స్

టాలీవుడ్ కొత్త హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో ఆమె ఎదుగుతున్నారు. పెద్ద హిట్ కోసం ప్రయత్నిస్తున్న భాగ్యశ్రీకి... లెనిన్ ద్వారా మంచి అవకాశం వచ్చింది. ఈ ఒక్క సినిమాతో అఖిల్, ఇటు భాగ్యశ్రీకి మంచి మార్కులు పడ్డాయి. శ్రీ లీల కంటే భాగ్యశ్రీ బోర్సే బెటర్ అంటూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా వైరల్ అయ్యే స్థాయికి ఆమె ఎదిగారు. అయితే అలాంటి భాగ్యశ్రీ.. తనపై వస్తున్న ఐరన్ లెగ్ ట్రోల్స్ పై స్పందించారు.

యాక్టర్ గా పాత్రకు న్యాయం చేయడమే తన పని అంటూ వ్యాఖ్యానించారు. స్టోరీ సెలెక్ట్ చేసుకున్న తర్వాత కూడా స్క్రిప్ట్ లో మార్పులు జరుగుతాయని వివరించారు. తన కంట్రోల్ లో లేని వాటికి ఐరన్ లెగ్ అని ముద్ర వేయడం సరికాదని మండిపడ్డారు. ఇది అందరూ హీరోయిన్లకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఒకవేళ తాను పాత్రకు న్యాయం చేయనప్పుడు తిట్టినా కూడా పడతానన్నారు. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. కాగా అఖిల్, భాగ్యశ్రీ నటించిన లెనిన్ మొన్న రిలీజ్ అయి మంచి కలెక్షన్స్ రాబడుతోంది.

## డిసెంబర్‌లో ఇడుపు కాయితం




టాలీవుడ్‌లో విభిన్నమైన కంటెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే జీనియస్ డైరెక్టర్ సుకుమార్ (సుకుమార్ రైటింగ్స్), యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ (బన్నీ వాస్ వర్క్స్) సంయుక్తంగా సరికొత్త క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి హీరోగా, యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "ఇడుపు కాయితం" అనే వెరైటీ టైటిల్‌ను ఖరారు చేశారు. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ స్టోరీతో అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనింగ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం, ఇటీవలే వైభవంగా పూజా కార్యక్రమాలను జరుపుకుంది. ఈ సినిమా అనౌన్స్ అయిన అతి తక్కువ సమయంలోనే "ఇడుపు కాయితం" అనే విలక్షణమైన టైటిల్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. అసలు ఈ టైటిల్ వెనుక ఉన్న నేపథ్యం ఏంటా అనే ఆసక్తి సినీ లవర్స్‌లో పెరిగిపోయింది. టైటిల్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేస్తూ ప్రేక్షకుల్లో భారీ హైప్ తీసుకొచ్చిన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు కూడా విపరీతమైన రెస్పాన్స్ దక్కింది.

ఈ సినిమాలో తెలంగాణ ప్రసిద్ధ ఫోక్ సాంగ్స్ ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ పై విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. ప్రియదర్శి, నాగదుర్గల కాంబినేషన్‌తో పాటు ఈ చిత్రంలో ఒక హోమ్లీ స్టార్ కాస్టింగ్ ఉంది. శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో అలరించబోతున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఎలాంటి బ్రేకులు లేకుండా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసి, ఈ ఏడాది డిసెంబర్ ఫస్ట్ వీక్‌లో సినిమాను గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




## ముంబైలో 'ది ఒడిస్సీ' సందడి

ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్న హాలీవుడ్ చిత్రం 'ది ఒడిస్సీ' జూలై 17న విడుదల కానున్న నేపథ్యంలో, చిత్ర బృందం భారతదేశంలో సందడి చేస్తోంది. ప్రముఖ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్, నటులు మాట్ డామన్, టామ్ హాలెండ్, నిర్మాత ఎమ్మా థామస్‌లు ముంబైలో జరిగిన ఒక ప్రత్యేక స్క్రీనింగ్, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముంబై నగరాన్ని తన ప్రమోషన్ల టూర్‌లో భాగం చేయడంపై క్రిస్టఫర్ నోలన్ స్పందిస్తూ, సినిమాలను అమితంగా ప్రేమించే ముంబై ప్రేక్షకులకు తన చిత్రాన్ని ముందే పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2017లో 'డంకిర్క్' సినిమా సమయంలో తొలిసారి ఇక్కడికి వచ్చినప్పటి నుండి ముంబైతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని, ఆ తర్వాత 'టెనెట్' సినిమాలోని కొన్ని కీలక భాగాలను కూడా ఇక్కడే చిత్రీకరించామని ఆయన గుర్తుచేసుకున్నారు.


### ఆ దర్శకుడితో పనిచేయాలనేది 20 ఏళ్ల కోరిక

ఈ చిత్రంలో ప్రధాన పాత్ర (ఒడిస్సస్) పోషించిన మాట్ డామన్ సినిమా నిర్మాణంలో నోలన్ విజన్‌ను కొనియాడారు. 'ట్రాయ్ నగరం దహనమయ్యే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నప్పుడు అది కేవలం ఒక 'ఫ్లాష్‌బ్యాక్' సన్నివేశం మాత్రమే అని తెలిసి నోలన్ ఆలోచనా పరిధి ఎంత పెద్దదో అర్థమైంది' అని డామన్ పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో భారతీయ ప్రముఖ దర్శకుడు శేఖర్ కపూర్‌తో కలిసి పనిచేయాలనేది తన 20 ఏళ్ల కోరికని ఆయన వెల్లడించారు. మరో నటుడు టామ్ హాలెండ్ మొరాకో ఎడారిలో జరిగిన షూటింగ్ అనుభవాలను పంచుకుంటూ, సినిమా సెట్‌లోకి అడుగుపెడితే కాలంలో వెనక్కి వెళ్లిన అనుభూతి కలిగిందని అన్నారు.

### జూలై 17న భారతీయ థియేటర్లలో విడుదల

మహాకావ్యం 'ది ఒడిస్సీ' కథను సినిమాగా మలచడంపై నోలన్ మాట్లాడుతూ.. ప్రేక్షకుల అంచనాల ఒత్తిడి తీసుకోకుండా, ఒరిజినల్ కథకు పూర్తి గౌరవం ఇస్తూ తనదైన శైలిలో ఉత్తమ చిత్రంగా దీనిని తెరకెక్కించినట్లు చెప్పారు. గ్రీస్, మొరాకో, ఐస్‌లాండ్, ఇటలీ వంటి పలు దేశాల్లో చిత్రీకరణ జరుపుకున్న ఈ విజువల్ వండర్ జూలై 17న భారతీయ థియేటర్లలో విడుదల కానుంది.

## ఆర్యపై చీటింగ్ కేసు



ప్రముఖ తమిళ నటుడు ఆర్యతో పాటు ఆయన నటిస్తున్న 'అనంతన్ కాడు' చిత్ర బృందంపై హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. సినిమా చిత్రీకరణ నిమిత్తం అద్దెకు తీసుకున్న అత్యాధునిక డిజిటల్ కెమెరాలు, లైటింగ్ పరికరాలకు సంబంధించిన రూ. 1.80 కోట్లకు పైగా బకాయిలను చెల్లించకుండా మోసగించారని జూబ్లీహిల్స్ వెంకటగిరి పరిధిలోని 'తాహెర్ సినీ టెక్నిక్' సంస్థ పోలీసులను ఆశ్రయించింది.

బాధితుల కథనం ప్రకారం.. 'అనంతన్ కాడు' చిత్ర షూటింగ్ కోసం గతేడాది ఫిబ్రవరిలో నటుడు ఆర్య, నిర్మాత వినోద్ తమ సంస్థను సంప్రదించి అత్యంత ఖరీదైన కెమెరాలు, లైటింగ్ యూనిట్లను అద్దెకు తీసుకున్నారు. మొత్తం రూ. 2.12 కోట్ల అద్దెకు గానూ.. షూటింగ్ పూర్తయిన తర్వాత మెజారిటీ వాటా అయిన రూ. 1.80 కోట్లకు పైగా బకాయిలను చిత్రబృందం చెల్లించలేదు. సినిమా విడుదలకు ముందే మొత్తం బకాయిలు చెల్లించి 'నో డ్యూస్ సర్టిఫికేట్' తీసుకుంటామని లిఖితపూర్వకంగా అంగీకరించినప్పటికీ, ఆ తర్వాత ఫోన్ కాల్స్, వాట్సప్ సందేశాలకు స్పందించకుండా ఎగవేసినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

అంతేకాకుండా, బకాయిల విషయమై సంప్రదించిన తమ సంస్థ మేనేజర్‌ను నటుడు ఆర్య, నిర్మాత వినోద్, ఆర్య వ్యక్తిగత సహాయకుడు కిశోర్ కలిసి బెదిరింపులకు గురిచేశారని సంస్థ అకౌంటెంట్ జావేద్ అలీ తన ఫిర్యాదులో ఆరోపించారు. వాస్తవాలను కప్పిపుచ్చి కేరళలోని న్యాయస్థానం నుండి వీరు మధ్యంతర ఉత్తర్వులు కూడా పొందినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.